క్లుప్తంగా

కస్తూర్బాలో దుప్పట్ల పంపిణీ



హసన్‌పర్తి: భీమారంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో లయన్స్ క్లబ్ హసన్‌పర్తి ఆధ్వర్యంలో సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు జన్మదినాన్ని పురస్కరించుకుని దుప్పట్లు అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ గంగారపు రజనీకాంత్, క్లబ్ కార్యదర్శి శ్యాంసుందర్, కోశాధికారి కృపాకర్, సభ్యులు వెలగందుల భీష్మనాథం, చెన్నూరి శ్రీనివాస్, తోట సంపత్, చిలగాని మోహన్, సాంబయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థికి ఆర్థికసాయం



విద్యారణ్యపురి: దామెర మండలం ల్యాదెల్ల గ్రామానికి చెందిన డిగ్రీ విద్యార్థి రాకేష్‌కు కళాశాల ఫీజు నిమిత్తం విద్యా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ వడ్డెపల్లిలోని కార్యాలయంలో రూ.9,500 ఆర్థికసాయాన్ని చెక్కు రూపంలో సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా విద్యా ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్ల మహేందర్, సలహాదారులు గురుజాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా విద్యార్థికి డబ్బు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో దాతలు మాదారపు వాణిశ్రీ, అశోక్‌కుమార్, ఫౌండేషన్ బాధ్యులు వనపర్తి పద్మావతి, ఉదయశ్రీ, ప్రభాకర్, మేకరి దామోదర్, వాణిరాణి, గజ్జెల స్వరూప, రాపాక సంతోష్, స్వాతి, యాకయ్య, మహ్మద్ రఫీ, చిట్టిబాబు, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు పరిశోధకులకు డాక్టరేట్


రజిత


స్వరూప


శ్వేత

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో ముగ్గురు మహిళా పరిశోధకులకు యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రకటించింది. 'మిషన్ కాకతీయ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ ఏ సోషియాలజికల్ స్టడీ ఇన్ వరంగల్ డిస్ట్రిక్ట్ ఆఫ్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి సోషియాలజీ విభాగంలో రజితకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి మల్లారెడ్డి తెలిపారు. అలాగే, 'తెలంగాణ నుంచి బతుకుదెరువు కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి వెతలను రచయితలు ఏ విధంగా తమ రచనల్లో చిత్రించారో' అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి దూలం స్వరూప, 'హెప్టో ప్రొటెక్టివ్ ఆన్ సమ్ మెడిసినల్ ప్లాంట్స్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ పాలీహెర్బల్ ఫార్ములేషన్' అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి పరిశోధకురాలు శ్వేత ఊరుగొండ.. డాక్టరేట్ పట్టా అందుకున్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

కాజీపేట: కాజీపేట పట్టణంలో సోమవారం ముగ్గురు యువకులు మృతి చెందడంతో రాజకీయ పార్టీలకు అతీతంగా పలువురు నాయకులు బాధిత కుటుంబ సభ్యులను వేర్వేరుగా పరామర్శించారు. చిరు వ్యాపారుల సంఘం నాయకుడు రాంకిశోర్ ఉపాధ్యాయతో పాటు ఇద్దరు యువకులు అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. ఈమేరకు ఆయా కుటుంబాలను డీసీసీ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డితో పాటు కార్పొరేట్లు ఓదార్చారు. ఆయా కార్యక్రమాల్లో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ, రజాలీ, నాయకులు ఎండి.అంకూస్, ఎంవి.రాజు, ఇప్ప శ్రీకాంత్, బోయిని కుమార్‌యాదవ్, గుర్రం కోటేశ్వర్ పాల్గొన్నారు.

గీత కార్మికుడికి గాయాలు

హసన్‌పర్తి: తాటిచెట్టు పైనుంచి ప్రమాదవశాత్తు జారి కిందపడి ఓ గీత కార్మికుడు గాయపడ్డాడు. ఈమేరకు హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. హసన్‌పర్తి మండలం సిద్ధాపురానికి చెందిన గోపగాని సాంబయ్య ఆదివారం సాయంత్రం కల్లుగీయానికి తాటిచెట్టు ఎక్కాడు. ప్రమాదవశాత్తు జారి కిందపడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని సర్పంచ్ ధనలక్ష్మి సూచించారు.

మెస్ చార్జీలు పెంచాలని వినతి

వరంగల్ రూరల్: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల మెస్ చార్జీలు(మధ్యాహ్నం భోజనం) పెంచాలని ఏబీఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ డాక్టర్ బి.గోపికి సోమవారం వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచకపోవడంతో రుచికరమైన భోజనం అందని పరిస్థితి నెలకొందన్నారు. అలాగే పాఠశాల్లో కనీస మౌలిక సదుపాయాలు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు.

వైభవంగా ఉత్తరద్వార దర్శనాలు

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలోని పలు వైష్ణవ దేవాలయాల్లో ఉత్తరద్వార దర్శనాలు వైభవంగా జరిగాయి. దైవదర్శనం కోసం భక్తులు సూర్యోదయం కంటే ముందు సోమవారం తెల్లవారుజాము నుంచి దేవాలయాల వద్ద క్యూలైన్లలో వేచి ఉండి ఉత్తర ద్వారం ద్వారా ఆలయప్రవేశం చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

- సాక్షి నెట్‌వర్క్


భద్రకాళి దేవస్థానం రోడ్డులోని లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో..


అదాలత్ సమీపంలోని వేంకటేశ్వరస్వామి దేవాలయంలో..


కాశిబుగ్గ ఓసిటీ రోడ్డులోని అయ్యప్పస్వామి దేవాలయంలో..


ఎక్సైజ్‌కాలనీలోని వేంకటేశ్వరస్వామి దేవాలయంలో..


కాజీపేట అభయాంజనేయ స్వామి ఆలయంలో..


హసన్‌పర్తి: పూజలు చేస్తున్న భక్తులు


కాశిబుగ్గ రంగనాథస్వామి ఆలయంలో..


గోవిందరాజుల గుట్ట ఆలయంలో..


ఉర్సు గుట్ట గోదాదేవి ఆలయంలో..


రంగశాయిపేట సీతారామచంద్రస్వామి ఆలయంలో..

అంతరాలు లేని సమాజానికి కృషి

న్యూశాయంపేట: అంతరాలు లేని సమసమాజ స్థాపనకు ఏబీ బర్ధన్ కృషిచేశారని, ఆయన ఆశయ సాధనకు ప్రతీఒక్కరు పాటు పడాలని సీపీఐ మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య పిలుపునిచ్చారు. హనుమకొండ బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి ఏబి బర్ధన్ 6వ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, మదెల ఎల్లేశ్, వీరస్వామి, దీన, రవిశంకర్, నిధి, ప్రభాకర్, రాజేందర్ పాల్గొన్నారు.


బర్ధన్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

వాసవి క్లబ్ సేవలను మరింతగా విస్తరిస్తాం


ప్రమాణ స్వీకారం చేస్తున్న వాసవి క్లబ్ సభ్యులు

వరంగల్ చౌరస్తా: సామాజిక సేవా కార్యక్రమాల్లో వాసవి క్లబ్ వరంగల్‌ను అగ్రస్థానంలో నిలిపేందుకు తమ కార్యవర్గం కృషి చేస్తోందని క్లబ్ నూతన అధ్యక్షుడు, ప్రొఫెసర్ వెంకటనారాయణ అన్నారు. నగరంలోని పిన్నవారివీధి వాసవి భవన్‌లో వాసవిక్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రవ్వ గీత ఆధ్వర్యంలో క్లబ్ నూతన అధ్యక్షుడు ప్రొఫెసర్ వెంకటనారాయణతో పాటు కార్యవర్గ సభ్యులు ఆదివారం రాత్రి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కార్యదర్శి ఇరుకుల్ల రామకృష్ణ మాట్లాడుతూ ఆర్యవైశ్య కమ్యూనిటీతోపాటు పేద వర్గాల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా వాసవి క్లబ్ విజయం థీమ్‌తో కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో మాజీ మేయర్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ ఉపాధ్యక్షుడు గుండా ప్రకాష్‌రావు, అవోపా మాజీ అధ్యక్షుడు పోకల చందర్, వాసవి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కురువెల్ల రాజగోపాల్, వాసవి క్లబ్ రీజినల్ చైర్మన్ డాక్టర్ వల్లాల పద్వీరాజ్, వాసవి క్లబ్ కేబినెట్ సెక్రటరీ పబ్బతి సునీత, కోశాధికారి శ్రీరామ్ శైలజ, వైస్ గవర్నర్ గంప సాంబమూర్తి, జోనల్ చైర్మన్ పుల్లూరు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మరుగున పడుతున్న కళలను కాపాడుకుందాం

మడికొండ: మరుగున పడుతున్న ప్రజాకళలను ప్రతీఒక్కరు కాపాడుకోవాలని తెలంగాణ ప్రజా నాట్యమండలి హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టెపాక రవి పిలుపునిచ్చారు. మడికొండ శివారులోని రాజన్న బండ వద్ద సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో ఈనెల 5, 6, 7 తేదీల్లో మడికొండ శివారులో ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరాన్ని కళాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాజీపేట మండల కార్యదర్శి మునిగాల భిక్షపతి, కళాకారులు అరూరి పూలమ్మ, శోభ, డప్పు కళాకారులు కొట్టె శ్రీధర్, బైరపాక శ్రీధర్, గొకల రాజయ్య, రాజారపు రత్నం, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రవి

అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి


అశ్రితను అభినందిస్తున్న ఎమ్మెల్యే రమేష్

హసన్‌పర్తి: అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశానికి గుర్తింపు తీసుకురావాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. ఇటీవల కేరళలో ముగిసిన 7వ జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించిన భీమారానికి చెందిన సంగాల అశ్రితను సోమవారం అభినందించారు. హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ జక్కుల రజిత, సిరంగి సునీల్, డివిజన్ అధ్యక్షులు అటికం రవీందర్, మణీందర్‌నాథ్, రైతుబంధు సమితి జిల్లా కార్యవర్గ సభ్యుడు సంగాల విక్టర్‌బాబు, దేవస్థాన మాజీ డైరెక్టర్ సంగాల చిన్న, వెంకటేశ్వర్లు, నాయకపు శ్రీనివాస్, సాయి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ అవార్డు గ్రహీతకు అభినందనలు

ఎంజీఎం: గ్లోబల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా మెడిదకాల్ స్టూడెంట్ ఆఫ్ అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిషియన్స్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్‌లో కేఎంసీకి చెందిన కూచన సాయికిరణ్.. జాతీయస్థాయి అవార్డు అందుకోవడం అభినందనీయమని యూనివర్సిటీ వీసీ కరుణాకర్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రవీణ్ అన్నారు. ఈమేరకు యూనివర్సిటీ కార్యాలయంలో కిరణ్‌ను సోమవారం సన్మానించారు. జాతీయ స్థాయి ఎక్సలెన్స్ ఇన్ ఎవడెమిక్ అవార్డును జాతీయ స్థాయిలో అందుకున్న ఇద్దరిలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన సాయి కిరణ్ ఉండడం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా దేవులపల్లి ట్రస్టు నుంచి ఆయనకు రూ.10,116లను రిజిస్ట్రార్ అందించారు.


సాయికిరణ్‌ను అభినందిస్తున్న రిజిస్ట్రార్

క్రైం కార్నర్

చికిత్స పొందుతున్న యువకుడి మృతి

మడికొండ: అనారోగ్య సమస్య కారణంగా ఉరి వేసుకొని ఆత్మహత్యాయత్నానికి యత్నించిన యువకుడు.. చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మడికొండలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మడికొండ గ్రామానికి చెందిన గుజ్జుల తరుణ్(24)కు కిడ్నీలో రాళ్లు రావడంతో చికిత్స తీసుకుంటున్నాడు. అయినా నొప్పి తగ్గకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆదివారం రాత్రి బాత్రూమ్ క్లీన్ చేసే యాసిడ్ తాగి ఆత్మహత్యకు యత్నించాడు. ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందాడు. మృతుడి తండ్రి రాజు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దివ్య తెలిపారు.

చికిత్స పొందుతున్న విద్యార్థి..

హసన్‌పర్తి: చికిత్స పొందుతూ బీటెక్ విద్యార్థి సోమవారం మృతి చెందాడు. హసన్‌పర్తి మండలం సీతానాగారానికి చెందిన బైకాని హేమంత్ (19) నగరంలోని ఓ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. అయితే, కళాశాలకు సక్రమంగా హాజరు కావడం లేదని తండ్రి మందలించాడు. దీంతో డిసెంబర్ 29న హేమంత్ క్రిమిసంహారక మందు తాగాడు. ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

జెన్‌కో ట్రాన్స్‌కో సీఎండీ ప్రభాకర్ రావును కలిసిన శ్రీధర్



హన్మకొండ: టీఎస్ జెన్‌కో, ట్రాన్స్‌కో చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ దేవులపల్లి ప్రభాకర్‌రావును తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ -327 రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ కలిశారు. హైదరాబాద్‌లో ప్రభాకర్‌రావును సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం, జ్ఞాపిక అందించి సన్మానించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్‌ఎంను కలిసిన అద్దె బస్సుల యజమానులు
హన్మకొండ: టీఎస్ ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ జాస్తి శ్రీలతను ఆర్టీసీ అద్దె బస్సుల యజమానుల సంఘం నాయకులు కలిశారు. హనుమకొండలోని ఆర్టీసీ వరంగల్ రీజియన్ కార్యాలయంలో ఆర్‌ఎం శ్రీలతను అద్దె బస్సుల యజమానుల సంఘం రాష్ట్ర సలహాదారుడు లక్కం ప్రభాకర్, వరంగల్ రీజియన్ కన్వీనర్ మారిపల్లి రాంరెడ్డి, సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.

సీపీని కలిసిన రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు
కాజీపేట: వరంగల్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సీపీ డాక్టర్ ఏవీ రంగనాథ్‌ను హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ పాలక వర్గం సభ్యులు సోమవారం రాత్రి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీపీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.విజయచందర్ రెడ్డి, డాక్టర్ కె.సుధాకర్ రెడ్డి, ఈవీ శ్రీనివాస్ రావు, డాక్టర్ టి.విజయలక్ష్మి, పి.శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

మొగిలయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి
వరంగల్ చౌరస్తా: స్వాతంత్ర్య సమరయోధుడు బత్తిని మొగిలయ్య కాంస్య విగ్రహంతో పాటు హాల్‌ను ఖిలా వరంగల్‌లో నిర్మించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. బీజేపీ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో మొగిలయ్యగౌడ్ జయంతి కార్యక్రమాన్ని వరంగల్ జేపీఎన్ రోడ్డులో సోమవారం జరుపుకున్నారు.

పరస్పర సహకారంతో ఆర్థికాభివృద్ధి
హన్మకొండ చౌరస్తా: పరస్పర సహకారంతో సంఘ సభ్యుల ఆర్థిక పటిష్టతకు ఐకమత్యంతో కృషి చేద్దామని భద్రకాళి మున్నూరుకాపు పరపతి సంఘం ప్రధాన కార్యదర్శి లక్కాకుల రాజు అన్నారు. హనుమకొండ న్యూరాయపురలో నూతనంగా ఏర్పాటు చేసిన సంఘం భవన ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం జరిగింది.

పాఠశాలల్లో మెస్‌చార్జీలు పెంచాలి
కరీమాబాద్: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి సంబంధించి మెస్‌చార్జీలను పెంచేలా తగు చర్యలు తీసుకోవాలని ఏబీఎస్‌ఎఫ్ నాయకులు కోరారు. ఈమేరకు వరంగల్ కలెక్టర్ గోపికి వినతిపత్రం అందజేశారు.

వన సంపదను కాపాడుకుందాం
హన్మకొండ: వన సంపదను కాపాడుకుందామని మేదిని సాంఘిక సేవా సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి, పర్యావరణ ప్రేమికుడు ప్రకాశ్ అన్నారు. హైదరాబాద్ – చేవేళ్ల రోడ్డు మృగవాని పార్కు నుంచి మన్నెగూడ వరకు 46 కిలోమీటర్ల దూరంలో విస్తరించి ఉన్న వెయ్యి మర్రిచెట్లను రక్షించుకునేందుకు ప్రకాశ్ పాదయాత్ర చేపట్టారు.

మత్స్యకారుల సదస్సు కరపత్రాల ఆవిష్కరణ
హన్మకొండ చౌరస్తా: ఈనెల 30న హనుమకొండలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరగనున్న మత్స్యకారుల సదస్సును జయప్రదం చేయాలని టీఎంకేఎంకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ పిలుపునిచ్చారు. ఈమేరకు హనుమకొండ కుమార్‌పల్లిలోని చేపల మార్కెట్ వద్ద సదస్సుకు సంబంధించిన కరపత్రాలను సోమవారం ఆవిష్కరించారు.

వ్యాపార సంస్థల బంద్ పాటించిన వ్యాపారులు
కాజీపేట: చిరువ్యాపారుల సంఘం కార్యదర్శి రాంకిశోర్ ఉపాధ్యాయ మృతికి కాజీపేట చౌరస్తాలో సంఘం నాయకులు సోమవారం నివాళులు అర్పించారు. ఈమేరకు చౌరస్తాలోని వ్యాపార సంస్థలన్నింటిని మూసివేసి బంద్ పాటించారు.

వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలి
కరీమాబాద్: హిందువుల విశ్వాసాలు, మనోభావాలను కించపరిచేలా మాట్లాడిన బైరి నరేష్, రేంజర్ల రాజేష్‌లపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ బాధ్యులు కోరారు. ఈమేరకు వరంగల్ కలెక్టర్ గోపికి సోమవారం వినతిపత్రం అందజేశారు.

జర్నలిస్టు శంకర్‌పై చర్య తీసుకోవాలి
ఖిలా వరంగల్: అయ్యప్పస్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌కు బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్‌బాబుకు సంబంధాలు ఉన్నట్లు ఫొటోలు సృష్టించిన యూట్యూబ్ ఛానల్ నిర్వాహకుడు శంకర్‌పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు, వరంగల్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, కుసుమ సతీష్ డిమాండ్ చేశారు. ఈమేరకు వరంగల్ ఫోర్ట్‌రోడ్డులోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ ముస్క శ్రీనివాస్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు.

జేఎల్ ప్రశ్నపత్రం తెలుగులో ఉండాలి
హన్మకొండ: తెలుగుభాషలో జేఎల్ పరీక్షా ప్రశ్నాపత్రం ఉండేలా చూడాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.నరసింహారావు కోరారు. ఈమేరకు హనుమకొండలోని సర్క్యూట్ హౌస్‌లో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌ను సోమవారం కలిసి వినతిపత్రం అందించారు.

కాశిబుగ్గలో కరపత్రాల కలకలం

కాశిబుగ్గ: 19వ డివిజన్‌లోని కాశిబుగ్గలో సోమవారం కరపత్రాలు కలకలం రేపాయి. సీతారామాంజనేయ హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయం పేరు చెప్పుకొని కొంతమంది వ్యక్తులు భూ దందాకు పాల్పడుతున్నారని కరపత్రంలో పేర్కొన్నారు. అందులో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కన్వీనర్, ఉపాధ్యక్షులు ఆలయ అభివృద్ధి పేరుతో భక్తులను మోసం చేస్తున్నారని తెలిపారు. అయ్యప్పస్వామి గుడి కట్టిస్తా అని చెప్పి ఆలయ అధ్యక్షుడు డబ్బులు వసూలు చేయడమే కాకుండా ఆలయ హుండీ ఎత్తుకుపోయినట్లు ఆరోపించారు. ఇంకొకరు.. ప్రముఖ దినపత్రిక రిపోర్టర్‌గా చెప్పుకుంటూ దేవాలయ భూములను కాపాడుతున్నట్లు నటిస్తున్నాడని పేర్కొన్నారు. మరొకరు.. న్యాయాన్ని కాపాడే వృత్తిలో ఉంటూ ఆలయ భూములను కాపాడుతున్నట్లు నటిస్తూ దేవాలయ జాగాను అమ్మడానికి చట్టపరంగా ముందుకు వెళుతున్నాడని కరపత్రంలో పేర్కొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్


నాయకులను అరెస్ట్ చేసిన సుబేదారి పోలీసులు

హసన్‌పర్తి: కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు. సర్పంచ్‌లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పార్టీ సోమవారం తలపెట్టి చలో హైదరాబాద్ కార్యక్రమం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు వింజమూరి వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, ఆరెల్లి వెంకటస్వామి, దేవస్థాన మాజీ చైర్మన్ జన్ను రవి, కిరణ్‌ను అరెస్ట్ చేశారు.

కాజీపేట: కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు హైదరాబాద్ వెళ్లకుండా కాంగ్రెస్ నాయకులు పెరుమాండ్ల రామకృష్ణ, బంక సరళ, తదితరులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారికి అదుపులోకి తీసుకుని సుబేదారి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం వారిని వ్యక్తిగత పూచీకత్తుపై వదిలేశారు.

మట్టెవాడ పోలీస్‌స్టేషన్‌లో..
రామన్నపేట: నిరసన కార్యక్రమానికి హైదరాబాద్‌కు వెళ్లకుండా కాంగ్రెస్ నాయకులను మట్టెవాడ పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు అయిన వారిలో చిప్ప వెంకటేశ్వర్లు, దొంతుల రమేష్, దామెర రాజ్‌కమల్, గొండ శ్రీను, హైదర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక డ్రైవ్


మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్‌లోకి వెళ్తున్న ఏసీపీ

ఖిలా వరంగల్: రోడ్డు ప్రమాదాల నివారణపై పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని, యువతకు తరుచుగా కౌన్సెలింగ్ ఇవ్వాలని వరంగల్ ఏసీపీ కల్కోట్ల గిరికుమార్ ఆదేశించారు. ఈమేరకు వరంగల్ మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్, ఎస్సైలు, ఏఎస్సైలు, సిబ్బందితో సోమవారం జరిగిన సమీక్ష సమావేశంలో ఏసీపీ మాట్లాడారు. బహిరంగ ప్రదేశాల్లో మత్తు, మద్యం సేవించేవారిని కట్టడి చేయాలని, అర్ధరాత్రి వరకు మీటింగ్‌లు పెట్టకుండా నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. నిషేధిత గుట్కా, గంజాయి విక్రయాలపై నిఘా పెట్టాలని పేర్కొన్నారు. డీజే సౌండ్‌లతో ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే సదరు వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని, అల్లరిమూకల ఆటకట్టించాలని పేర్కొన్నారు. సామాన్యులకు సైతం న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని ప్రజలకు కలిగించేలా విధులు నిర్వర్తించాలని సూచించారు. సమీక్ష సమావేశంలో ఇన్‌స్పెక్టర్ ముస్క శ్రీనివాస్, ఎస్సైలు శ్రీలత, కుమార్, సుమన్, ఏఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నగరాభివృద్ధిపై ప్రధాని చొరవ చూపాలి

హన్మకొండ: వరంగల్ మహా నగర అభివృద్ధిపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యేక చొరవ చూపాలని ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ తిరుణహరిశేషు సూచించారు. హనుమకొండ నక్కలగుట్టలోని హోటల్ హరిత కాకతీయలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో అనేక రాష్ట్రాల్లో రాష్ట్ర రాజధానితోపాటు ఇతర నగరాలు అభివృద్ధి చెందాయన్నారు. కర్ణాటకలో బెంగుళూరుతో పాటు ఇతర నగరాలు, తమిళనాడులో చెన్నైతో పాటు ఇతర నగరాలు, కేరళలో తిరువనంతపురంతో పాటు ఇతర నగరాలు, చివరకు ఆంధ్రప్రదేశ్‌లో పలు నగరాలు అభివృద్ధి చెందాయని వివరించారు. అయితే తెలంగాణలో మాత్రం ఒక హైదరాబాదుకే అభివృద్ధి పరిమితమైందని ఆందోళన వ్యక్తం చేశారు. సమావేశంలో ప్రజావేదిక నాయకులు చిన్నాల యశ్వంత్ యాదవ్, దాడబోయిన సతీష్, ఎస్.వినయ్ చారి, రాము, ధనేశ్వర్, కృష్ణ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న శేషు

కాజీపేటలో పార్సిల్ సర్వీస్ సెంటర్ ప్రారంభం


నోడల్ డెలివరీ సెంటర్‌ను ప్రారంభిస్తున్న నంద

కాజీపేట: తెలంగాణ పోస్టల్ సర్కిల్‌లో హైదరాబాద్ తర్వాత ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాజీపేట పోస్టాఫీసులో నోడల్ డెలివరీ సెంటర్ (ఎన్‌డీసీ)ను ప్రారంభించినట్లు ఎస్పీ బానోతు నంద తెలిపారు. కాజీపేట పోస్టాఫీసులో సోమవారం నోడల్ డెలివరి సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు వచ్చే పార్సిల్ సర్వీసులను ఇక నుంచి పోస్టుమెన్లు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సదుపాయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పోస్టల్ అధికారి రాజేందర్‌తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈఓ, బాధ్యులు

విద్యారణ్యపురి: ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పీఆర్టీయూటీఎస్) హనుమకొండ జిల్లా శాఖ రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను డీఈఓ కార్యాలయంలో డీఈఓ అబ్దుల్‌హై, పీఆర్టీయూ బాధ్యులు సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మంద తిరుపతిరెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ శ్రీహరి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శంకర్‌రావు, జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ శ్రీనివాస్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తిరునగరి శ్రీనివాస్, ఎడ్ల ఉపేందర్‌రెడ్డి బాధ్యులు అనురాధ, కుమార్, సూరిబాబు, కోమల్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్యాంప్ పాఠశాలలో క్యాలెండర్ ఆవిష్కరణ
మామునూరు: పీఆర్టీయూటీఎస్ అధ్యక్షుడు కటకం రఘు ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఖిలా వరంగల్ మండలం మామునూరు టీఎస్ఎస్పీ నాలుగో బెటాలియన్ ప్రాంగణంలోని పాఠశాలలో హెచ్‌ఎం శ్రీనిధి సోమవారం ఆవిష్కరించారు.

ఇన్‌స్పెక్టర్‌ను కలిసిన బీజేపీ నాయకులు
వరంగల్ రూరల్: వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో నూతనంగా ఏర్పడిన ఏనుమాముల పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ వడ్డే చేరాలు, ఎస్సై రాజన్‌బాబును 14వ డివిజన్ ఎన్‌టీఆర్‌నగర్‌కు చెందిన బీజేపీ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.